TGTEL/26/A4015

తెలంగాణ మంజీరా

సామాన్యుని చేతిలో అక్షర అస్త్రం తెలంగాణ మంజీరా

హైదరాబాద్ 02 ఎడిటర్ : సత్యనారాయణ 08 గురువారం అక్టోబర్ 2026 పేజీలు 4 సంపుటి:01 సంచిక : 152 తెలుగువారి పత్రిక..... మీ కోసం

రిపోర్టర్లు కావలెను

తెలంగాణ మంజీరా

తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.

తెలుగు రాష్ట్రాలలో సంచలనాలు సృష్టిస్తున్న తెలంగాణ మంజీరా

మీకు సరైన వేదిక... అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పిస్తోంది.

98496 38320

ఉద్యోగులకు తెల్లంగాణ ప్రభుత్వం దసరా కానుక..

రెండు డీఏలు విడుదల

- ఉద్యోగులకు రెండు పెండింగ్ డీఏలు మంజూరు చేసిన తెలంగాణ ప్రభుత్వం
- మొత్తం 6.37 శాతం పెరగనున్న కరువు భత్యం
- అక్టోబర్ జీతంతో కలిపి పెరిగిన డీఏ చెల్లింపు
- ప్రభుత్వంపై ఏటా రూ. 2,500 కోట్ల అదనపు భారం

దసరా పండుగ ముందు తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు రాష్ట్ర ప్రభుత్వం తీపికబురు అందించింది. పెండింగ్‌లో ఉన్న రెండు విడతల కరవు భత్యాన్ని (డీఏ) మంజూరు చేస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నెల 1వ తేదీన జరిగిన మంత్రిమండలి సమావేశంలో తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా ప్రభుత్వం ఈ ఉత్తర్వులను వెలువరించింది.ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం, 2024 జనవరి 1 నుంచి డీఏ 33.67 శాతం నుంచి 37.31 శాతానికి, 2024 జులై 1 నుంచి 40.04 శాతానికి పెరగనుంది. దీంతో ఉద్యోగుల డీఏ మొత్తం 6.37 శాతం పెరిగినట్లయింది. పెరిగిన డీఏను అక్టోబరు నెల వేతనంతో కలిపి చెల్లించనున్నారు. అంటే నవంబరు 1వ తేదీన ఈ మొత్తం ఉద్యోగుల ఖాతాల్లో జమ కానుంది.2024 జనవరి నుంచి 2026 సెప్టెంబర్ వరకు పేరుకుపోయిన బకాయిలను జనరల్ ప్రావిడెంట్ ఫండ్ (జీపీఎఫ్) ఖాతాల్లో జమ చేస్తారు., ఆర్థిక భారం ఉన్నప్పటికీ ఈ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇప్పటికే వెల్లడించారు.

ఫ్రాన్స్‌ను ఇస్లాంస్వాధీనం చేసుకోవాలనుకుంటోంది..

డొనాల్డ్ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు..

తెలంగాణ మంజీరా . . అక్టోబరు 7

ఫ్రాన్స్ లో జరుగుతున్న భారీ విద్యార్థి ఆందోళనలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ (ఞశీఅఞశ్రీస ్‌తీబఎజూ) వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఈ నిరసనలకు అదుపుతప్పిన వలసలే కారణమని, దేశాన్ని (ఫ్రాన్స్) ఇస్లాం తన అధీనంలోకి తీసుకునే ప్రయత్నమే ఇదని ఆరోపించారు. తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ట్రూత్ సోషల్ (్‌తీబ్‌ష్ట్ర ౌశీషఱఞశ్రీ)' వేదికగా ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. ట్రంప్ వ్యాఖ్యలను ఫ్రాన్స్ ప్రభుత్వం తీవ్రంగా ఖండించింది.ఫ్రాన్స్‌లో జరుగుతున్నది అదుపులేని సామూహిక వలసల ఫలితమే తప్ప మరొకటి కాదని ట్రంప్ వ్యాఖ్యానించారు. విద్యావ్యవస్థలో నెలకొన్న లోపాలు, నిధుల కొరత, శిథిలావస్థకు చేరిన పాఠశాల భవనాలు, ఉపాధ్యాయుల కొరత వంటి సమస్యలపై ఆందోళనలు జరుగుతున్నాయి.విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు గత సెప్టెంబర్ నుంచి ఆందోళనలు చేస్తున్నారు. ఈ నిరసనల డిమాండ్లలో వలసలు లేదా మతపరమైన అంశాలు ఎక్కడా లేవు. ఈ క్రమంలో ట్రంప్ వ్యాఖ్యలపై ఫ్రాన్స్ విదేశాంగ మంత్రి జీన్-నోయెల్ బారో ఘాటుగా స్పందించారు. మన కథను మనమే రాసుకోకపోతే, ఇతరులు మన కోసం రాస్తారని ఆయన వ్యాఖ్యానించారు. దేశంలో జరుగుతున్న పరిణామాలను ఇతరులు తమకు అనుకూలంగా అన్వయించుకోవడానికి అనుమతించవద్దని ప్రభుత్వంలోని ఉన్నతాధికారులను హెచ్చరించారు.నిన్న జరిగిన నిరసనల్లో దేశవ్యాప్తంగా 2.5 లక్షల మంది పాల్గొన్నారని ప్రభుత్వ వర్గాలు చెప్పగా.. 4.5 లక్షల మంది పాల్గొన్నారని నిర్వాహకులు తెలిపారు. ఆందోళనలు హింసాత్మకంగా మారడంతో ఇప్పటివరకు 6,100 మందికి పైగా అరెస్ట్ అయ్యారు. పరిస్థితి తీవ్రత దృష్ట్యా ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ మంత్రులతో అత్యవసర సమావేశం నిర్వహించారు.

ఢిల్లీలో నిరసన.. రాహుల్ గాంధీ ప్రియాంకా గాంధీపై ఎఫ్ఐఆర్ నమోదు

రష్యాలో ఆయిల్ ట్యాంకర్‌పై ఉక్రెయిన్ డ్రోన్ దాడి.. 23 మంది ఇండియన్స్ సురక్షితం!

తెలంగాణ మంజీరా . . అక్టోబరు 7

రష్యా, ఉక్రెయిన్ దేశాల మధ్య దాదాపు ఐదేళ్లుగా యుద్ధం కొనసాగుతూనే ఉన్నది. తాజాగా నల్లసముద్రంలో ఉద్రిక్తతలు భగ్గుమన్నాయి . రష్యా రిసార్ట్ నగరమైనసోచి సమీపంలో లైబీరియా జెండా తో వెళ్తున్న ఓ భారీ ఆయిల్ ట్యాంకర్‌పై ఉక్రెయిన్ డ్రోన్లతో దాడికి పాల్పడింది. దాంతో ట్యాంకర్‌లో భారీగా మంటలు చెలరేగాయి. దాడి సమయంలో ట్యాంకర్‌లో ఉన్న సిబ్బంది

కానిస్టేబుల్‌కు అండగా కేటీఆర్

. బ్రెయిన్ స్ట్రోక్‌కు గురైన శంకర్ వైద్య ఖర్చులు భరిస్తానని భరోసా

తెలంగాణ మంజీరా . . అక్టోబరు 7

డ్యూటీలో ఉండగా బ్రెయిన్ స్ట్రోక్‌కు గురై సికింద్రాబాద్ కిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న మెదక్ టౌన్ పోలీస్‌స్టేషన్ కానిస్టేబుల్ దేవసోత్ శంకర్‌కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అండగా నిలిచారు. శంకర్ వైద్యానికి అయ్యే ఖర్చును వ్యక్తిగతంగా భరిస్తానని ఎక్స్ వేదికగా మంగళవారం ప్రకటించారు. బాధితుడు పూర్తిగా కోలుకొని సాధారణ స్థితికి వచ్చే వరకు ఆ కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని బాధిత కుటుంబానికి తెలుపాలని పార్టీ నేత ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు సూచించారు.శంకర్‌కు కుటుంబ సభ్యులు పలు దవాఖానల చుట్టూ తిప్పినా బెడ్ కొరత, ఈహెచ్ఎస్ సమస్యల కారణంగా సరైన సమయంలో వైద్యం అందలేదు. నిరుపేద కుటుంబానికి చెందిన శంకర్‌ను కాపాడుకొనేందుకు బంధువులు, తోటి కానిస్టేబుళ్లు రూ.1.5 లక్షలు సమకూర్చి ఆపరేషన్ చేయించారు. ప్రస్తుతం ఐసీయూలో ఉన్న ఆయనకు మరింత చికిత్స అవసరం కావడంతో సిబ్బంది విరాళాలు సేకరిస్తున్నారు. కానిస్టేబుల్ శంకర్ చికిత్స బాధ్యతను కేటీఆర్ తీసుకోవడంపై కుటుంబ సభ్యులు, సహచర పోలీసులు కృతజ్ఞతలు తెలిపారుఈహెచ్ఎస్ విఫలంపై ఆర్ఎస్పీ ఆగ్రహంఉద్యోగులు, పోలీసులకు ఆరోగ్య భరోసా క ల్పించాల్సిన ఈహెచ్ఎస్ వ్యవస్థ విఫలమైందని ఆర్ఎస్పీ మండిపడ్డారు. శంకర్ కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా ఉన్నతాధికారు లు స్పందించలేదని ఆరోపించారు. తన ట్వీట్‌కు స్పందించి కేటీఆర్ ముందుకొచ్చి వైద్య ఖర్చులు భరిస్తామని ప్రకటించిన తర్వాత అధికారులు మేలొని ఈహెచ్ఎస్ వర్తింపజేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు

ఏపీలో కొత్త విమానాశ్రయాలు ఏర్పాటు చేయబోతున్నాం

రామ్మోహన్ నాయుడు

తెలంగాణ మంజీరా . అక్టోబరు 7

కుప్పం, శ్రీకాకుళం విమానాశ్రయాలకు భూసేకరణ పూర్తయిందన్న రామ్మోహన్ నాయుడుభోగాపురం ఎయిర్‌పోర్టుతో పారిశ్రామికంగా ఉత్తరాంధ్ర అభివృద్ధి చెందుతుందని ధీమావిశాఖ ఏకనామిక్ రీజియన్ త్వరలోనే వాస్తవరూపం దాల్చుతుందన్న కేంద్ర మంత్రిఏపీలో కొత్త విమానాశ్రయాలను ఏర్పాటు చేయనున్నట్లు కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు వెల్లడించారు. శ్రీకాకుళం, కుప్పం, నాగార్జున సాగర్ సమీపంలో, అమరావతి వంటి ప్రాంతాల్లో ఈ నూతన విమానాశ్రయాలు రానున్నాయని చెప్పారు. ఇప్పటికే శ్రీకాకుళం, కుప్పం ఎయిర్‌పోర్టులకు భూసేకరణ ప్రక్రియ పూర్తయిందని మంత్రి స్పష్టం చేశారు.

మిగతా 2 లో

కెమిస్ట్రీలో ఇద్దరికి నోబెల్ పురస్కారం

తెలంగాణ మంజీరా . అక్టోబరు 7

స్టాక్‌హోమ్: ఈ ఏడాది రసాయన శాస్త్రంలో ఇద్దరు శాస్త్రవేత్తలకు నోబెల్ బహుమతి దక్కింది. హెన్రీ బీ కగన్, కెన్సో సోయిలను అవార్డు వరించింది. ఫార్మసీ ఉత్పత్తులకు అవసరమైన రియాక్షన్ డిజైన్లను ఇద్దరు కెమిస్టులు రూపొందించినట్లు నోబెల్ కమిటీ తన ప్రకటనలో పేర్కొన్నది.

కోతలు లేకుండా కరెంట్ సరఫరా చేయగలిగాం.. చేస్తున్నాం

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

తెలంగాణ మంజీరా . . అక్టోబరు 7

కాంగ్రెస్ సర్కార్ పాలనలో రాష్ట్రవ్యాప్తంగా కరెంట్ కోతల పరిస్థితి ఎలా ఉందో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. రేవంత్ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా సరైన నాణ్యమైన కరెంట్ లేక రైతులు బిక్కుబిక్కుమంటూ కాలమెళ్లదీయాల్సిన పరిస్థితి నెలకొంది. ఎప్పుడొస్తదో.. వచ్చినా ఎప్పుడు పోతదో చెప్పలేని పరిస్థితులు నెలకొన్నాయి.24 గంటలు కాదు కనీసం 5-6 గంటలు కూడా సరైన కరెంట్ ఉండకపోవడంతో రైతన్నలు చేసేదేమి లేక కొన్ని ప్రాంతాల్లో ట్యాంకర్లతో నీటిని తరలిస్తు .

మిగతా 2 లో

ఢిల్లీలో నిరసన.. రాహుల్ గాంధీ ప్రియాంకా గాంధీపై ఎఫ్ఐఆర్ నమోదు

తెలంగాణ మంజీరా . .అక్టోబరు 7

సీఈసీ జ్ఞానేష్ కుమార్ రాజీనామా కోరుతూ కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ సహా పలువురు నేతలు మంగళవారం ఢిల్లీలో ఆందోళన చేసిన సంగతి తెలిసిందే. ఈ ఆందోళన నేపథ్యంలో రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ సహా పలువురు నేతలపై ఢిల్లీ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. వీరంతా ఢిల్లీలోని ఆకాశవాణి భవన్ వద్ద నిరసన చేపట్టారు. అయితే, అనుమతి లేకుండా ఆకాశవాణి భవన్‌లోకి ప్రవేశించారనే ఆరోపణతో పోలీసులు వారిపై కేసు నమోదు చేశారు.ఈ ఆందోళనలో పాల్గొన్న ఇతర ప్రతిపక్ష ఎంపీలు, కార్యకర్తలపై కూడా పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. సర్‌కు, జ్ఞానేష్ కుమార్‌కు వ్యతిరేకంగా ఇండియా బ్లాక్ ఎంపీలు ఆకాశవాణి భవన్ వద్ద ఆందోళన చేశారు. దాదాపు ఎనిమిది గంటలకుపైగా.. 260 మంది వరకు ఈ ఆందోళనలో పాల్గొన్నారు. అనంతరం మంగళవారం రాత్రి వీరందరినీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కేంద్ర ప్రభుత్వం వోట్ చోరీకి పాల్పడిందని ఆరోపిస్తూ ఇండియా బ్లాక్ ఎంపీలు మంగళవారం నిరసనలకు పిలుపునిచ్చారుదీనిలో భాగంగా పార్లమెంట్ భవనం నుంచి ఈసీఐ ప్రధాన కార్యాలయం వరకు పలువురు నేతలు ర్యాలీ చేపట్టారు. కానీ, వారిని పోలీసులు అడ్డుకున్నారు. ఎక్కడికక్కడ బారికేడ్లు ఏర్పాటు చేశారు. దీంతో నేతలు ఆకాశవాణి భవన్ వద్ద నిరసనకు దిగారు. అయితే, వారి నిరసనలకు అనుమతి లేదని పోలీసులు తెలిపారు. అదుపులోకి తీసుకున్నారు. తాజాగా వారిపై కేసు నమోదు చేశారు.

కోతలు లేకుండా కరెంట్ సరఫరా చేయగలిగాం.. చేస్తున్నాం

వరి చేన్లను తడుపుతున్నారు. కాంగ్రెస్ వచ్చింది.. కాంగ్రెస్ సర్కార్ పాలనలో రాష్ట్రవ్యాప్తంగా కరెంట్ కోతల పరిస్థితి ఎలా ఉందో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. రేవంత్ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా సరైన నాణ్యమైన కరెంట్ లేక రైతులు బిక్కుబిక్కుమంటూ కాలమెళ్లదీయాల్సిన పరిస్థితి నెలకొంది. ఎప్పుడొస్తదా.. వచ్చినా ఎప్పుడు పోతదో చెప్పలేని పరిస్థితులు నెలకొన్నాయి.24 గంటలు కాదు కనీసం 5-6 గంటలు కూడా సరైన కరెంట్ ఉండకపోవడంతో రైతన్నలు చేసేదేమి లేక కొన్ని ప్రాంతాల్లో ట్యాంకర్లతో నీటిని తరలిస్తూ వరి చేన్లను తడుపుతున్నారు. కాంగ్రెస్ వచ్చింది.. కరెంట్ కష్టాలు మళ్లీ తెచ్చింది అంటూ రాష్ట్రవ్యాప్తంగా అన్నదాతలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు పలు ప్రాంతాల్లో రైతులు జనరేటర్ల సహాయంతో నీళ్లు పారిస్తున్నారు. ఈ క్రమంలో ఇవేవీ పట్టనట్టుగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కరెంట్ గురించి చేసిన కామెంట్స్ చర్చనీయాంశంగా మారాయి.ప్రెస్‌మీట్‌లో మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. మన రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ విపరీతంగా పెరుగుతోంది. 15 వేల మెగావాట్ల మధ్యలో ఉండాల్సిన పీక్ డిమాండ్ దాదాపు ఇవాళ 20 వేల పీక్ డిమాండ్‌కు వెళ్తే కూడా ఇవాళ మన విద్యుత్ కంపెనీలైన ట్రాన్స్ మిషన్ వ్యవస్థ ఎటువంటి కోతలు లేకుండా కరెంట్ సరఫరా చేయగలిగాం. చేస్తున్నాం కూడా అన్నారు.

అవసరాలకు అనుగుణంగా సమతుల్యంగా ఎరువులు వాడాలి

. వ్యవసాయ శాఖ కూసుమంచి సహాయ సంచాలకులు రాజేష్.

తెలంగాణ మంజీరా . .అక్టోబరు 7

అవసరాలకు అనుగుణంగా సమతుల్యంగా ఎరువులను వాడాలని వ్యవసాయ శాఖ కూసుమంచి సహాయ సంచాలకులు రాజేష్ సూచించారు. మండల కేంద్రంలోని రైతు వేదిక లో బుధవారం ఇండియన్ పోటాష్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో పీఎం కిసాన్ సంగోష్టి సమతుల్య ఎరువుల వినియోగం పై రైతులకు అవగాహన సదస్సు ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...రైతులు ఎరువులను సరైన మోతాదులో సరైన సమయంలో సరైన పద్ధతులలో వినియోగించటం ద్వారా పెట్టుబడి ఖర్చులను తగ్గించుకుని పంట దిగుబడి ని మెరుగుపరుచుకోవచ్చునని తెలిపారు. వేప పూత .యూరియా, నానో ఎరువులు. పీడీఎం. సేంద్రియ ఎరువులను పంట అవసరాలకు అనుగుణంగా వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల వ్యవసాయాధికారి యం.రాధ, ఐపీఎల్ స్టేట్ హెడ్ సాగర్ ప్రకాష్ బోట్, మార్కెటింగ్ మేనేజర్ మురళీధరన్, ఖమ్మం సేల్స్ మేనేజర్ శైలేంద్ర, నితిన్రావు, ఏఈవో దాత్రి, సర్పంచ్ లు బోయిన వేణు, వల్లాల రాధాకృష్ణ, రైతు ప్రతినిధులు బచ్చలకూరి నాగరాజు, ఇరగదిండ్ల నాగరాజు, మన్నె కృష్ణారావు, మంకెన వెంకటేశ్వరరావు, చింతనిప్పు సైదులు, కడియాల నరేష్ కోసూరి రాజాబాబు, వెన్నబోయిన కమలాకర్, కాళంగి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

మెదక్‌లో ఘనంగా సేవా జ్యోతి కలశ యాత్ర

తెలంగాణ మంజీరా . .అక్టోబరు 7

భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "సేవా సంకల్ప అభియాన్" కార్యక్రమంలో భాగంగా బుధవారం మెదక్ జిల్లా కేంద్రంలో "సేవా జ్యోతి కలశ యాత్ర" ఘనంగా నిర్వహించారు.మెదక్ జిల్లా బీజేపీ అధ్యక్షులు శ్రీ వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ గారి ఆధ్వర్యంలో, ఉదయం 9 గంటలకు మెదక్ పట్టణంలోని శివాజీ చౌక్ వద్ద సేవా జ్యోతి కలశ యాత్ర కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మెదక్ పార్లమెంట్ సభ్యులు శ్రీ మాధవనేని రఘునందన్ రావు గారు హాజరయ్యారు.అనంతరం రాందాస్ చౌరస్తా నుంచి బీజేపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాదయాత్రగా పాల్గొని పోస్టాఫీసు కూడలి వరకు చేరుకున్నారు. అక్కడ లి"సేవా జ్యోతి కూడలి"లిగా పేరు పెట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు.ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారు 2001లో గుజరాత్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించడం ద్వారా ప్రారంభమైన ప్రభుత్వాధినేతగా 25 ఏళ్ల సేవా ప్రయాణాన్ని పురస్కరించుకుని దేశవ్యాప్తంగా "సేవా సంకల్ప అభియాన్" కార్యక్రమాలు నిర్వహిస్తున్న నేపథ్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీ గారు మాట్లాడుతూ, ప్రజాసేవ, సుపరిపాలన, దేశ అభివృద్ధి లక్ష్యాలతో సాగుతున్న సేవా కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

రష్యాలో ఆయిల్ ట్యాంకర్‌పై ఉక్రెయిన్ డ్రోన్ దాడి.. 23 మంది ఇండియన్స్ సురక్షితం!

.మొత్తం భారతీయులే కావడం గమనార్హం.దాడి జరిగినప్పుడు ఆయిల్ ట్యాంకర్‌లో ఉన్న 23 మంది భారతీయ సిబ్బందిని సురక్షితంగా కాపాడినట్లు రష్యా రవాణా మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఇది భారత అధికారులకు కొంత ఊరట కలిగించే విషయమని తెలిపింది 'నేవల్ డ్రోన్ల' ద్వారా ఈ దాడి జరిగిందని అధికారులు చెప్పారు. మంటల తీవ్రత ఎక్కువగా ఉండటంతో అగ్నిమాపక సిబ్బంది వాటిని అదుపు చేయలేకపోతున్నారని అన్నారు. ట్యాంకర్ నుంచి ముడిచమురు సముద్రంలోకి వ్యాపించి మండుతోందని, మంటలు కొంచెం తగ్గిన తర్వాత మళ్లీ ఆర్పే ప్రయత్నం చేస్తామని తెలిపారు.ఆయిల్ ట్యాంకర్‌లో మంటలు ఎగిసిపడుతున్న దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. సోచి నగరం సమీపంలో సముద్రంపై భారీగా నల్లటి పొగ, నారింజ రంగు మంటలు ఎగిసిపడుతున్నట్లు వీడియోల్లో కనిపిస్తున్నది. దాంతో సోచి నగర మేయర్ ముందుజాగ్రత్త చర్యగా తీర ప్రాంతానికి, బీచ్‌లకు ప్రజల రాకపోకలపై ఆంక్షలు విధించారు. అయితే నల్లసముద్రంలో వాణిజ్య నౌకలను లక్ష్యంగా చేసుకుని దాడులు జరగడం ఇదే మొదటిసారి కాదు.2022లో యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి ఇరు దేశాలు వాణిజ్య నౌకలను టార్గెట్ చేస్తున్నాయి. కాగా రొమేనియా తీరంలో ఓ నౌక మునిగిపోయి ఒకరు మృతి చెందిన ఘటన జరిగిన మరుసటిరోజే ఉక్రెయిన్ ఈ డ్రోన్ దాడికి పాల్పడటం గమనార్హం. ఈ దాడి రష్యానే చేసిందని, అందులోనూ ఒక భారతీయ సిబ్బంది గాయపడ్డారని ఉక్రెయిన్ ఆరోపించింది. మరోవైపు రష్యా కూడా ఇటీవల ఉక్రెయిన్ ధాన్యాన్ని తరలిస్తున్న నౌకలపై దాడులు చేస్తున్నది.తమ నగరాలపై రష్యా చేస్తున్న దాడులకు ప్రతీకారంగానే రష్యా చమురు మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకుంటున్నామని ఉక్రెయిన్ వాదిస్తున్నది. ఇటీవలి వారాల్లో దాడులను తీవ్రతరం చేస్తామని ఇరుపక్షాలు ప్రకటించాయి. గతంలో రష్యాలోని చమురు కేంద్రాలపై జరిగిన ఉక్రెయిన్ దాడులవల్ల సముద్రంలో ఆయిల్ స్లిక్‌లు ఏర్పడటం, బీచ్‌లను మూసివేయడం, ఆకాశం నుంచి విషపూరిత నల్లటి వర్షం కురవడం వంటి పర్యావరణ నష్టాలు సంభవించాయి. ఇప్పటి ఈ ఘటనతో మరోసారి అలాంటి ముప్పు పొంచి ఉందని ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

ఆన్లైన్ వీజ్ఞూలేకుండానే మంజూరైన రుణం

తెలంగాణ మంజీరా (కుక్కునూరు)అక్టోబర్ 7

జూలై నెలలో వింజరం గ్రామంలోని శ్రీ సాయిబాబా గ్రూపులకు ఆన్లైన్ వీజ్ఞూలేకుండానే మరియు కుక్కునూరు వెలుగు శాఖ ప్రాజెక్టు అసిస్టెంట్ మేనేజర్ భానుమతి సంతకం లేకుండానే బ్యాంకు నుంచి నేరుగా రుణం తీసుకున్నారు ఈ విషయమై సంబంధిత జజ, ాూవీ ను వివరణ కోరగా గ్రూపు సభ్యులే బ్యాంకు నుంచి రుణం పొందినట్లు తెలిపారు ఈ విషయమై మా యొక్క జిల్లా అధికారి కి ాూవీ సంతకం లేకుండా బ్యాంకులో సబ్మిట్ చేసిన వీజ్ఞూ కాపీని జిల్లా అధికారికి వాట్సప్ ద్వారా తెలియజేయడం జరిగింది వెలుగు శాఖ జిల్లా అధికారులు వచ్చి విచారణ చేసి సంబంధిత గ్రూపు వారిపై చర్యలు తీసుకుంటానని తెలియజేసినారు కొన్ని గ్రామాలకు గ్రూపుల వారు మేము డ్వాక్రా రుణాలు ఇవ్వటం లేదని ప్రవేటు ఫైనాన్స్ వాళ్ల దగ్గర రుణాలు తీసుకుంటున్నట్లు ఓ దినపత్రికలో వచ్చిన వార్తలు పూర్తిగా అవాస్తవం తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లిస్తేరుణాలు ఇవ్వటానికి వెలుగు శాఖఉన్నది త్వరలోనే గ్రామాలలో డ్వాక్రా గ్రూపులతో మీటింగ్ ఏర్పాటు చేసి ప్రైవేటు ఫైనాన్స్ వల్ల జరిగే నష్టాల గురించి తెలియజేస్తాను అని వెలుగు శాఖఅసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ భానుమతి తెలియజేశారు.

ఈనెల 11 నుంచి ఏడుపాయల్లో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు.. వైభవంగా ఏర్పాట్లు

ఈనెల 11 నుంచి ఏడుపాయల్లో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

తెలంగాణ మంజీరా . .అక్టోబరు 7

పాపన్నపేట,అక్టోబర్ 7:తెలంగాణలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వనదుర్గామాత ఆలయంలో ఈనెల 11 నుంచి 20వ తేదీ వరకు దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ ఈఓ మఠం వీరేశం తెలిపారు. బుధవారం ఆయన ఉత్సవాల వివరాలను వెల్లడించారు.శరన్నవరాత్రుల్లో భాగంగా ప్రతిరోజూ అమ్మవారు వివిధ దేవతా అవతారాల్లో భక్తులకు దర్శనమివ్వనున్నారు. 11న బాల త్రిపుర సుందరి దేవి అవతారంలో (ముదురు పసుపు), 12న శ్రీ గాయత్రి దేవి అవతారంలో (గులాబీ), 13న శ్రీ అన్నపూర్ణ దేవి అవతారంలో (నీలం), 14న శ్రీ మహా చండీ దేవి అవతారంలో (ఆకుపచ్చ), 15న శ్రీ మహాలక్ష్మి దేవి అవతారంలో (పెసర), 16న శ్రీ సరస్వతీ దేవి అవతారంలో (తెలుపు), 17న శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి అవతారంలో (నారింజ), 18న శ్రీ దుర్గాదేవి అవతారంలో (ఎరుపు), 19న శ్రీ మహిషాసుర మర్ధిని దేవి అవతారంలో (మెరూన్), 20న శ్రీ రాజరాజేశ్వరీ దేవి వనదుర్గాదేవి అవతారంలో (పసుపు) భక్తులకు దర్శనమివ్వనున్నట్లు ఈఓ తెలిపారు.ఈనెల 15న దుర్గామాతకు బోనాలు, 19న సువాసిని పూజతో పాటు చండీ హోమం నిర్వహించనున్నట్లు వెల్లడించారు.నవరాత్రుల సందర్భంగా ప్రతిరోజూ గోత్రనామార్చన పూజకు రూ.1,116 రుసుము నిర్ణయించినట్లు తెలిపారు. అలాగే నవరాత్రుల్లో ఏదైనా ఒకరోజు పూజా కార్యక్రమంలో పాల్గొనే భక్తులు రూ.251 చెల్లించి పూజలో పాల్గొనవచ్చని పేర్కొన్నారు.నవరాత్రి ఉత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించాలని ఈఓ మఠం వీరేశం కోరారు.ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది సూర్య శ్రీనివాస్, మధుసూదన్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, పల్లె సాయిబాబా, నరేష్, మహేష్, యాదగిరి, దీపక్ రెడ్డి, బలరాం తదితరులు పాల్గొన్నారు

ఏపీలో కొత్త విమానాశ్రయాలు ఏర్పాటు చేయబోతున్నాం

విశాఖపట్నంలో జరిగిన సీఐఐ సదస్సులో ఆయన మాట్లాడుతూ ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు.భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మాణంతో ఉత్తరాంధ్ర ప్రాంతం ఒక మినీ ఎకనామిక్ సిటీగా రూపాంతరం చెందనుందని కేంద్ర మంత్రి అన్నారు. ఈ ఎయిర్‌పోర్టు ఈ ప్రాంత అభివృద్ధికి ఒక చోదకశక్తిగా పనిచేస్తుందని, వలసలను నివారించడంలో కీలకపాత్ర పోషిస్తుందని ధీమా వ్యక్తం చేశారుఉత్తరాంధ్రలో భారీ పారిశ్రామిక అభివృద్ధి జరగనుందని, భోగాపురం విమానాశ్రయం ఆంధ్రప్రదేశ్‌కు గర్వకారణంగా నిలుస్తుందని ఆయన అభివర్ణించారు. ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న 'విశాఖ ఎకనామిక్ రీజియన్' కూడా త్వరలోనే వాస్తవరూపం దాల్చనుందని రామ్మోహన్ నాయుడు తెలిపారు. రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతికి, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేస్తున్నాయని పేర్కొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల రుణాలను రద్దు చేయాలని సిపిఎం ఆధ్వర్యంలో మంత్రి కి వినతి.

వనపర్తి జిల్లా ఆత్మకూర్ తెలంగాణ మంజీరా అక్టోబర్ 7

అమరచింత మండల కేంద్రంలో మక్తల్ ఎమ్మెల్యే మంత్రివర్యులు వాకిటి శ్రీహరి బుధవారం సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు కోఆప్షన్ సభ్యులు ఎస్ అజయ్. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎస్.రాజుల ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమరచింతలోని ఐదో వార్డులో దళితులకు 1985లో ఆనాటి ప్రధాని ఇందిరా హయంలో 125 మందికి ఇండ్లు కట్టించి ఇచ్చారని కానీ ప్రస్తుతం హౌసింగ్ శాఖ వారు అట్టి ఇళ్లకు ప్రతి ఒక్కరూ రెండు లక్షల చొప్పున చెల్లించాలని చెబుతూ పోస్టల్ ద్వారా పదేపదే నోటీసులు పంపడం జరుగుతుందని మంత్రి దృష్టికి వారు తెలిపారు. ఈ సమస్యపై ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో మంత్రి దృష్టికి తీసుకెళ్లగా పరిష్కారం చేస్తానని ఎన్నికల్లో హామీ ఇవ్వడంతో అట్టి హామీని అమలు చేసి దళిత కుటుంబాలను ఆదుకోవాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు బుచ్చన్న. విజయ్ శ్యాంసుందర్. రవికుమార్. జల్సా రమేష్ సతీష్. సైకిల్ కురుపన్న తదితరులు పాల్గొన్నారు

విద్యారంగం ను గందరగోళంగా మారుస్తున్న ప్రభుత్వం

కార్పోరేట్ శక్తుల చేతిలో బంధీగా ఉన్న విద్యారంగం.- టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి టి.వెంగళరావు.

తెలంగాణ మంజీరా . .అక్టోబరు 7

విద్యా రంగం ను తెలంగాణ ప్రభుత్వం గందరగోళంగా మారుస్తుందని టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి టి.వెంగళరావు ఆరోపించారు. మండల కేంద్రంలో సంఘం మండల కమిటి సమావేశంను నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు..విద్యాశాఖను సాక్షాతూ ముఖ్యమంత్రి నిర్వహిస్తున్నప్పటకీ ఒక సృష్టమైన విధి విధానాలు లేకుండా విద్యా శాఖ నిర్వహించటం దారుణం అన్నారు. విద్యా రంగం పూర్తిగా దెబ్బతింటుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరో తరగతి నుంచి 9 వరకు పరీక్ష పేపర్లు బాహ్య మూల్యంకనం మండల కేంద్రంలో చేయాలని ఆదేశాలు సరికాదని అన్నారు. పేపరు కు మూడు రూపాయలు ఇస్తామని చెప్పటం విడ్డూరంగా ఉందన్నారు. ఈ మూల్యంకం వలన విద్యార్థులలో గందరగోళ పరిస్థితి ఏర్పడుతుందన్నారు. వెంటనే బాహ్య మూల్యంకన ప్రక్రియ ను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. సీఎం కు విద్యాశాఖ పై ప్రేమ ఉంటే పదో తరగతి పేపర్ల మూల్యంకనం చేసిన బిల్లులను విడుదల చేయాలని కోరారు. విద్యా రంగం కార్పొరేట్ శక్తుల చేతిలో బంధీగా ఉందన్నారు. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయులను పోస్టులను భర్తీ చేయాలని, పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం సంఘం నూతన కమిటిని ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో సంఘం ప్రతినిధులు పి. నాగిరెడ్డి, మల్లయ్య, మండల అధ్యక్ష, కార్యదర్శు కార్యదర్శులు గా టి.గోవిందరావు, టి.రామారావు లు, ఉపాధ్యాక్షుడు గా రవి, అనిల్, చీనా, కార్యదర్శులు గా గణేష్, లెనిన్, నాగరాజు, చావా జ్యోతి, శంకర్, వెంకన్న, కోటేశ్వరరావు, నాగేశ్వరరావు, గోవిందరెడ్డి, శ్రీనివాసరావు, రాంబాబు, భాగ్యలక్ష్మి, జ్యోతిర్మయి, వాణిశ్రీ, నాగేల్మీరా,సరిత తదితరులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

అక్రిడిటేషన్ కార్డుల పేరుతో అక్రమ వసూళ్లు చేస్తే ఉపేక్షించం..

మెదక్ ప్రెస్‌క్లబ్ అభ్యున్నతే లక్ష్యంజర్నలిస్టుల సంక్షేమానికి కృషి

డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కోసం అర్హులైన జర్నలిస్టులకు సహకారం

మెదక్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు శివ్వన్నగారి నరసింహా చారి తెలంగాణ

తెలంగాణ మంజీరా . .అక్టోబరు 7

:అక్రిడిటేషన్ కార్డులు ఇప్పిస్తామంటూ డబ్బులు వసూలు చేయడం, మెదక్ ప్రెస్‌క్లబ్ పేరుతో అక్రమ వసూళ్లకు పాల్పడడం వంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని మెదక్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు శివ్వన్నగారి నరసింహా చారి పేర్కొన్నారు. బుధవారం మెదక్ జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ భవనంలో సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జర్నలిస్టుల సంక్షేమం, ప్రెస్‌క్లబ్ అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా నూతన కార్యవర్గం పనిచేస్తోందని తెలిపారు. మెదక్ జిల్లాలో అక్రిడిటేషన్ కమిటీకి సంబంధించి కొందరు భారీ మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నారంటూ ఆరోపణలు వస్తున్నాయని పేర్కొన్నారు.

ఖైదీల సౌకర్యాలపై పరిశీలన

సంగారెడ్డి, తెలంగాణ మంజీరా న్యూస్ :

ఖైదీల సమస్యల, సౌకర్యాలపై బుధవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. సౌజన్య కంది కేంద్ర కారాగారాన్ని సందర్శించి, జైలులోని ఖైదీలకు అందుతున్న సౌకర్యాలు, న్యాయ సహాయం వారి సమస్యలను పరిశీలించారు. జైలులోని వివిధ విభాగాలను సందర్శించి ఖైదీలతో నేరుగా మాట్లాడారు. ఖైదీలకు అందుతున్న ఆహారం, వైద్య సదుపాయాలు, పారిశుద్ధ్యం, తాగునీరు తదితర సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే ఖైదీలకు ఉచిత న్యాయ సహాయం అందుబాటులో ఉందని, తమకు సంబంధించిన న్యాయపరమైన సమస్యలు ఉంటే జిల్లా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించవచ్చని తెలిపారు. ఖైదీలు తమ సమస్యలను స్వేచ్ఛగా తెలుపాలని, వారి సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని కార్యదర్శి తెలిపారు. ఖైదీలలో చట్టంపై అవగాహన పెంపొందించడంతో పాటు, విడుదల అనంతరం సమాజంలో బాధ్యతాయుతమైన పౌరులుగా జీవించేందుకు అవసరమైన మార్గదర్శకత్వం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జైలు అధికారులు, న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐఆర్ పెండింగ్ నోటీసులను పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

సంగారెడ్డి, తెలంగాణ మంజీరా న్యూస్ :

అర్హత కలిగిన ప్రతి ఒక్క ఓటరు ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సూచించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో పెండింగ్‌లో ఉన్న నోటీసులు, విచారణలను వేగవంతంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. బుధవారం కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు సంగీత, పాండు లతో కలిసి ఎస్ఐఆర్-2026 ప్రక్రియపై రాజకీయ పారజదధులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఎస్ఐఆర్ ప్రక్రియలో అందిన ప్రతి క్లెయిమ్, అభ్యంతరాన్ని నిర్దేశిత స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ (ఎస్ఓపీ) ప్రకారం క్షుణ్ణంగా పరిశీలించి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో గుర్తించిన అనామలీస్ , నో మ్యాపింగ్ ఓటర్లకు నోటీసులు జారీ చేసి, వారి నుంచి అవసరమైన పత్రాలు, వివరాలను సేకరిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. అందిన పత్రాలు, వివరాలను నిబంధనల ప్రకారం పరిశీలించి తదుపరి ప్రక్రియలో పొందు పరుస్తున్నట్లు తెలిపారు. నోటీసులు అందుకున్న వారిలో అర్హత కలిగిన ఓటర్లు ఉంటే, నిబంధనలకు అనుగుణంగా అవసరమైన పత్రాలను సమర్పించేలా బూత్ లెవల్ ఏజెంట్లు వారికి సహకరించే విధంగా రాజకీయ పార్టీలు చర్యలు తీసుకోవాలని కోరారు. అర్హులైన ప్రతి ఓటరుకు జాబితాలో స్థానం కల్పించేలా సమన్వయంతో పనిచేయాలని పొలిటికల్ పార్టీల ప్రతినిధులను కోరారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్లు సంగీత, పాండు, వివిధ పొలిటికల్ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల విభాగపు అధికారులు పాల్గొన్నారు.

పత్తి కొనుగోలుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్

తెలంగాణ మంజీరా నల్గొండ అక్టోబర్ 7

2026--27 సంవత్సరానికి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు పత్తిని కొనుగోలు చేసేందుకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ మార్కెటింగ్, వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులను ఆదేశించారు.బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పత్తి మద్దతు ధర సేకరణపై సంబంధిత అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు.ఈ ఖరీఫ్ సీజన్‌లో జిల్లాలో సుమారు 5,93,795 ఎకరాల్లో పత్తి సాగు కాగా, 3,56,257 మెట్రిక్ టన్నుల పత్తి మార్కెట్‌కు వచ్చే అవకాశం ఉందని అధికారులు కలెక్టర్‌కు వివరించారు.దీనికి అనుగుణంగా కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆయన సూచించారు.జిల్లాలో 26 జిన్నింగ్ మిల్లులు ఉండగా,కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) ఆధ్వర్యంలో 10 పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం సీసీఐ ద్వారా పత్తికి క్వింటాల్‌కు రూ.8,667 మద్దతు ధర ప్రకటించిందని, పత్తిలో తేమ శాతం 8 వరకు ఉంటే పూర్తి మద్దతు ధర లభిస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు.కపాస్ కిసాన్ యాప్, పత్తి నాణ్యత ప్రమాణాలు, కొనుగోలు కేంద్రాల వివరాలపై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. వ్యవసాయ విస్తరణ అధికారుల ద్వారా ప్రతి పత్తి రైతుకు కొనుగోలు కేంద్రాలు, కొనుగోలు రోజులు, సెలవు రోజుల వివరాలను ముందుగానే తెలియజేయాలని సూచించారు.ప్రతి కేంద్రంలో నెల రోజుల కొనుగోలు షెడ్యూల్,మద్దతు ధర, తేమశాతం తదితర వివరాలను ఫ్లెక్సీల ద్వారా ప్రదర్శించాలని ఆదేశించారు.పత్తి కొనుగోలు కేంద్రాల్లో రైతులకు తాగునీరు, మరుగుదొడ్లు,నీడ, అవసరమైతే రాత్రి బస సౌకర్యం, మైక్ ఏర్పాటు చేయాలని చెప్పారు. ప్రతి కేంద్రంలో పోలీస్ పికెటింగ్, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. పత్తి విక్రయించిన రైతులకు తక్షణమే చెల్లింపులు జరిగేలా సీసీఐ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జిన్నింగ్ మిల్లుల యజమానులు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు మించి ప్రైవేట్‌గా పత్తి కొనుగోలు చేసి రైతులకు మేలు చేయాలని కలెక్టర్ కోరారు. పత్తిలో తేమను ప్రతి రెండు రోజులకు ఒకసారి తనిఖీ చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

లింగ నిర్ధారణ పరీక్షలకు పాల్పడితే కఠిన చర్యలు

అర్హతలు, నిబంధనలు పాటించే స్కానింగ్ కేంద్రాలకే రిజిస్ట్రేషన్, రెన్యువల్

స్కానింగ్ కేంద్రాలపై నిరంతర పర్యవేక్షణ చేపట్టాలి

అడిషనల్ కలెక్టర్ పాండు

సంగారెడ్డి, తెలంగాణ మంజీరా న్యూస్ :

గర్భస్థ పూర్వ, గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలను నిషేధించే పీసీపీఎన్ డి టి చట్టాన్ని జిల్లాలో పకడ్బందీగా అమలు చేయాలని అడిషనల్ కలెక్టర్ పాండు అధికారులను ఆదేశించారు. లింగ నిర్ధారణ పరీక్షలకు పాల్పడే స్కానింగ్ కేంద్రాలపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. బుధవారం అడిషనల్ కలెక్టర్ ఛాంబర్‌లో గర్భస్థ పూర్వ, గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షల నిషేధ చట్టంపై జిల్లా స్థాయి అడ్వైజరీ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని స్కానింగ్ కేంద్రాల రిజిస్ట్రేషన్, రెన్యువల్, రికార్డుల నిర్వహణ, చట్టం అమలు, ప్రజల్లో అవగాహన కల్పించే అంశాలపై సమీక్షించారు. జిల్లాలో స్కానింగ్ కేంద్రాల రిజిస్ట్రేషన్, రెన్యువల్ సమయంలో అన్ని నిబంధనలు, నిర్దేశిత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అర్హతలు, అవసరమైన అనుమతులు కలిగి, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించబడుతున్న స్కానింగ్ కేంద్రాలకు మాత్రమే రిజిస్ట్రేషన్, రెన్యువల్ చేయాలని అధికారులను ఆదేశించారు. ఏ స్కానింగ్ కేంద్రంలోనైనా గర్భిణీ స్త్రీలకు నిర్వహించే స్కానింగ్ ద్వారా పుట్టబోయే శిశువు ఆడా, మగా అనే లింగ నిర్ధారణ చేయడం పూర్తిగా

నిషేధమని తెలిపారు. ఎవరైనా లింగ నిర్ధారణ పరీక్షలకు పాల్పడినట్లు గుర్తిస్తే పీసీపీఎన్డీటీ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే స్కానింగ్ కేంద్రాల అనుమతులను రద్దు చేయడంతో పాటు, అవసరమైన సందర్భాల్లో సీజ్ చేసే చర్యలు కూడా చేపట్టాలని స్పష్టం చేశారు. లింగ నిర్ధారణ పరీక్షల నివారణ, పీసీపీఎన్డీటీ చట్టం సమర్థవంతమైన అమలుకు సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని అడిషనల్ కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో డీఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ లలితాదేవి, డీసీహెచ్ఎస్ శ్రీధర్ కుమార్, జిల్లా స్థాయి అడ్వైజరీ కమిటీ సభ్యులు డా. లక్ష్మి శైలజ, డాక్టర్ శశికల, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు అడ్వకెట్ శైలజ ,డా. రాజు గౌడ్, సంబంధిత వైద్యులు, తదితరులు పాల్గొన్నారు.

మహిపాల్‌రెడ్డిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

లంబాడా హక్కుల పోరాట సమితి డిమాండ్

సంగారెడ్డి, తెలంగాణ మంజీరా (న్యూస్ ప్రతినిధి):

జిల్లా కంది మండల పరిధిలోని ఎర్దనూర్ గ్రామంలోని సేవాలాల్ మహారాజ్ మాలధారణలో ఉన్న నేనావత్ గోపాల్‌పై జరిగిన ఘటనకు లంబాడ హక్కుల పోరాట సమితి నాయకులు నిరసన తెలిపారు. ఈ విషయంపై రూరల్ పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేశారు. మహిపాల్‌రెడ్డిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు కావడాన్ని లంబాడా హక్కుల పోరాట సమితి స్వాగతించింది. బాధితులకు న్యాయం చేయాలంటూ ప్రజా, గిరిజన సంఘాలు చేపట్టిన నిరసనలు, దీక్షలు, నిరంతర ఒత్తిడి ఫలితంగానే కేసు నమోదైందని సంఘం నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా లంబాడా హక్కుల పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షుడు సురేష్ నాయక్, జిల్లా కార్యదర్శి మహేష్ రాథోడ్ మాట్లాడుతూ కేసులో నిందితుడిని వెంటనే అరెస్ట్ చేసి బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఎర్దనూర్ పరిధిలోని క్రషర్‌ను తొలగించాలని, గిరిజనుల భద్రతకు అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్యాతోల్ మజ్జి సర్పంచ్ శంకర్ నాయక్, బ్యాతోల్ మాజీ ఉపసర్పంచ్ ప్రకాష్ నాయక్, దీక్షా బాపులు, నాయక్'జగదీష్, శ్రీనివాస్, ప్రకాష్, భీమ్రావు, సేవాలాల్ మహారాజ్ పూజారిల్లు గిరిజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తాగు నీటి విషయంలో ముందస్తు జాగ్రత్త

మంజీరా, సింగూరు ప్రాజెక్టులో నీళ్లు లేవ్

ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి

పలు సమస్యల పరిష్కారంపై అధికారులతో సమీక్ష

టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

సంగారెడ్డి, తెలంగాణ మంజీరా న్యూస్ :

రానున్న ఏడు నెలలు తాగునీటి విషయంలో పరిస్థితి తీవ్రంగా ఉండే అవకాశం ఉందని, అందుబాటులో ఉన్న ప్రతి నీటి చుక్కను జాగ్రత్తగా వినియోగించుకోవాలని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. తాగునీరు, విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం విద్యుత్, ఆర్‌డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ, మున్సిపల్ అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. సంగారెడ్డి, సదాశివపేట మున్సిపాలిటీల పరిధిలో నెలకొన్న పరిస్థితులపై అధికారులతో చర్చించారు. జగ్గారెడ్డి మాట్లాడుతూ కాలం చెప్పినట్లు, కాలానికి అనుగుణంగా నడుచుకోవాలని, సరైన వర్షాలు లేవు. మనం సింగూరు ప్రాజెక్టు పై ఆధారపడి ఉన్నామని, సింగూరుకు వచ్చే నీరు కర్ణాటక, మహారాష్ట్రలో కురిసే వర్షాలపై ఆధారపడి ఉంటుంది. ఎవరినో నిందిస్తే సమస్య పరిష్కారం కాదని,. నీళ్లు ఉంటేనే సమస్యకు పరిష్కారం లభిస్తుంది. నీటి లభ్యతను బట్టే వినియోగం ఉండాలని పేర్కొన్నారు. సంగారెడ్డి, సదాశివపేట మున్సిపాలిటీలతో పాటు నాలుగు మండలాల గ్రామాల్లో నీటి లభ్యత, పొదుపుపై చాటింపు వేయాలని సూచించారు. మున్సిపాలిటీల్లో పాంప్లెట్లు, మైక్‌ల ద్వారా ఇంటింటా ప్రచారం నిర్వహించాలని చెప్పారు. మంజీరా బ్యారేజీ నుంచి హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స నీటి డ్రాయింగ్‌ను ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా నియంత్రించేలా విజ్ఞప్తి చేస్తే, మున్సిపాలిటీకి మరికొంత కాలం తాగునీటి సరఫరా కొనసాగించే అవకాశం ఉంటుందని సమావేశంలో చర్చించారు. అవసరమైతే మున్సిపాలిటీల్లో ట్యాంకర్ల ద్వారా తాగునీరు సరఫరా చేసేందుకు ముందస్తు ఏర్పాట్లు చేయాలని సూచించారు. కంది పరిసర చెరువుల్లో నీరు అందుబాటులో ఉందని, గ్రామంలోని 28 బోర్లకు అవసరమైన మోటార్లు ఏర్పాటు చేయాలని నాయకులు కోరారు. మిషన్ భగీరథ సరఫరాలో ప్రెషర్ పెంచితే ఇస్మాయిల్‌ఖాన్‌పేట, హనుమాన్‌నగర్, ఫసల్‌వాది గ్రామాలకు నీటి సరఫరా మెరుగుపడుతుందని సమావేశంలో ప్రస్తావించారు. కంది మండలం తోపుగొండలో మిషన్

భగీరథ నీరు నెలకు నాలుగుసార్లు మాత్రమే వస్తోందని నాయకులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, జిల్లా మంత్రి దామోదర్ రాజనర్సింహ పర్యవేక్షణలో నిపుణుల కమిటీ సూచనల మేరకే నీటిని విడుదల చేసినట్లు చెప్పారు. భవిష్యత్తులో డ్యామ్‌ను కాపాడుకోవాలనే ఉద్దేశంతోనే నీటిని విడుదల చేశారు. ప్రతిపక్షాలు విమర్శలు చేయడం సహజమే కానీ, సాంకేతిక నిపుణుల సూచనల మేరకు తీసుకున్న నిర్ణయాన్ని రాజకీయం చేయడంలో అర్థం లేదని జగ్గారెడ్డి పేర్కొన్నారు.

హాస్టల్ లో ఆకస్మిక తనిఖీ..!

వసతులపై ఆరా తీసిన వెల్ఫేర్ డైరెక్టర్ శ్రీధర్ బాబు

సంగారెడ్డి, తెలంగాణ మంజీరా (న్యూస్ ప్రతినిధి):

జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ సంక్షేమ హాస్టల్ ను హాస్టల్ వెల్ఫేర్ డైరెక్టర్ శ్రీధర్ బాబు మంగళవారం ఆకస్మికంగా పర్యటించి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా హాస్టల్ లో విద్యార్థులకు అందిస్తున్న వసతులు, భోజనం నాణ్యత, మరుగుదొడ్లు, మంచినీటి సౌకర్యం, పరిశుభ్రత తదితర అంశాలను స్వయంగా పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని, నాణ్యమైన భోజనం, మెరుగైన వసతులు కల్పించాలని సిబ్బందికి సూచించారు. విద్యార్థులకు స్కూల్ డ్రెస్సులు నైట్ డ్రెస్ తో పాటు వైట్ షూ బ్లాంకెట్స్ త్వరలోనే ఇవ్వడం జరుగుతుందని, ఇక్కడ హాస్టల్స్ చూస్తుంటే చాలా చూడముచ్చటగా ఉందని జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో హాస్టల్స్ పరిశుభ్రంగా ఉన్నాయని డైరెక్టర్ తెలిపారు. హాస్టల్ నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్, సిబ్బంది, విద్యార్థి నాయకులు అఖిలేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాజకీయం కాదు.. పోరాటం దేశ ప్రజల హక్కు

రాహుల్ గాంధీ పోరాటానికి మద్దతుగా జగ్గారెడ్డి, నిర్మల సంఘీభావ దీక్ష

కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలి

సంగారెడ్డి, తెలంగాణ మంజీరా న్యూస్ :

రాజకీయాలు కావని, దేశ ప్రజల ఓట్లు ప్రతి ఒక్క పౌరునిగా హక్కు అని దేశ ప్రజల ఓటు హక్కును, అని టిజిఐసిసి నిర్మల జగ్గారెడ్డి అన్నారు. బుధవారం ప్రజాస్వామ్య హక్కులను పరిరక్షించేందుకు లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేస్తున్న పోరాటానికి మద్దతుగా టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, ఆయన సతీమణి నిర్మల జగ్గారెడ్డి పట్టణంలోని పాత బస్టాండ్ సమీపంలో అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి సంఘీభావ దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ వ్యవహారశైలిపై తీవ్ర ఆరోపణలు చేశారు. బీజేపీ బలపడిన రాష్ట్రాల్లో ఎన్నికల వ్యవస్థను తమకు అనుకూలంగా మార్చుకుని అధికారంలోకి వచ్చేందుకు ప్రయత్నించిందని ఆరోపించారు. ఎన్నికల కమిషన్ సహకారంతోనే బీజేపీ మూడుసార్లు కేంద్రంలో అధికారంలోకి వచ్చిందని, ఈ అంశంపై రాహుల్ గాంధీ అనేక సందర్భాల్లో ప్రశ్నలు లేవనెత్తారని పేర్కొన్నారు. ఇది కేవలం కాంగ్రెస్ పార్టీ రాజకీయ పోరాటం కాదని దేశ ప్రజల ఓటు హక్కును కాపాడే రాజకీయ యుద్ధమని, దేశ ప్రజల హక్కుల పరిరక్షణ కోసం రాహుల్ గాంధీ పోరాడుతున్నారన్నారు.సర్ ప్రక్రియలోనూ ఎన్నికల కమిషన్ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించిన ఆయన, ఓట్ల జాబిత విషయంలో తలెత్తుతున్న వివాదాలపై ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఎన్నికల కమిషన్‌పై ఉందన్నారు. దేశ ప్రజల ఓటు హక్కును దెబ్బతీసే ప్రయత్నాలు జరుగుతున్నాయని రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ పోరాటానికి మద్దతు తెలుపుతూ దేశవ్యాప్తంగా ఉధృతం చేయాలన్నారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఢిల్లీలో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీతో పాటు ప్రతిపక్ష నేతలను పోలీసులు అడ్డుకోవడం, అదుపులోకి తీసుకోవడాన్ని ఖండించారు. దేశంలో స్వతంత్ర ఎన్నికల వ్యవస్థకు పునాదులు పడిన కాలం నుంచి నెహ్రూ గాంధీ కుటుంబం ప్రజాస్వామ్య వ్యవస్థల పరిరక్షణకు ప్రాధాన్యం ఇచ్చిందని పేర్కొన్నారు. మాజీ ప్రధానులు ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ దేశం కోసం ప్రాణాలు కోల్పోయారని, సోనియా గాంధీ సుదీర్ఘకాలం ప్రజా జీవితంలో సేవలందించారని గుర్తుచేశారు. త్యాగాల చరిత్ర ఉన్న కుటుంబం నుంచి వచ్చిన రాహుల్ గాంధీ ఇప్పుడు దేశ ప్రజల ఓటు హక్కు కోసం పోరాడుతున్నారని, అందుకు ప్రజలంతా స్వచ్ఛందంగా మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. దీక్షలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, ఉద్యమానికి సంఘీభావం ప్రకటించారు.

పాలమాకుల సహకార సంఘంలో నిధులు దుర్వినియోగం చేసిన అధికారులను వదిలి పెట్టి ప్రజా ప్రతినిధుల ఆస్తులను అటాచ్ చేస్తారా .

డిసిఒ ప్రభాకర్ వైఖరి పై మండిపడిన గాదె రాజశేఖర్ . - సీఈఓల ఆస్తులను జప్తు చేసి వారిపై విచారణ జరపాలి .- డిపాజిట్లు , గోల్డ్ లోన్లు , రైతుల నిధులను దుర్వినియోగం చేసిన వారిపై చర్యలు తీసుకోరా. -. కోట్లు దుర్వినియోగం చేసిన వారికి జిల్లా సహకార శాఖ అధికారుల అండదండలు . రైతులకు న్యాయం చేయాలని రాజశేఖర్ డిమాండ్. .

శంషాబాద్ , అక్టోబర్ 7 . తెలంగాణ మంజీరా

శంషాబాద్ మండలంలోని పాలమాకుల సహకార సంఘంలో రైతులకు సంబంధించిన కోట్లాది రూపాయలను దుర్వినియోగం చేసిన వారిని వదిలిపెట్టి సంఘం డైరెక్టర్ల ఆస్తులు జప్తు చేస్తామంటూ సహకార శాఖ నోటీసులు జారీ చేయడానికి సహకార సంఘం మాజీ డైరెక్టర్ గాదే రాజశేఖర్ తీవ్రంగా ఖండించారు . నిధులు దుర్వినియోగానికి ప్రధాన కారకులైన మాజీ సీఈవో శౌ రెడ్డి , ప్రస్తుత సీఈఓ రఘురాజ్ ఆస్తులను జప్తు చేసి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని దుర్వినియోగమైన నిధులను రికవరీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు . సహకార సంఘంలో కోటి 30 లక్షల రూపాయల లెక్కలు తేలని విషయం ఆడిట్ అధికారులు గుర్తించి సీఈఓ కు తెలియజేసిన ఆ విషయాన్ని పాలకవర్గ సభ్యులకు తెలుపకపోవడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు . సహకార సంఘం లాభాలలో నడుస్తున్నట్లు సమావేశాలలో సర్వసభ్య సమావేశంలో తప్పుడు సమాచారం ఇచ్చిన వారిపై ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. . డి సి ఓ ప్రభాకర్ ఇద్దరు నిందితులకు అండగా నిలుస్తున్నారని ఆయనపై కూడా విచారణ జరిపి అసలు దోషులు ఎవరు అనేది తెలియజేయాలని డిమాండ్ చేశారు . సహకార సంఘం ద్వారా జరిపిన విత్తనాల వ్యాపారంలో ఇతర జిల్లాల వారికి ఎలాంటి పూచికత్తు తీసుకోకుండా లక్షలాది రూపాయల సరుకును ఎలా ఇచ్చారని రాజశేఖర్ ప్రశ్నించారు . ఫర్టిలైజర్ షాప్ ల వారికి వీటిని సరఫరా చేసినప్పటికీ వారి దగ్గర ఎలాంటి రిసిప్ట్ కూడా తీసుకోకపోవడం వీరి విచ్చలవిడితనానికి నిదర్శనం అని పేర్కొన్నారు . ఆఫ్ లైన్ లో బ్యాంకుకు 5 కోట్ల రూపాయలు రావాల్సి ఉండగా , ఆన్లైన్లో రెండు కోట్లు మాత్రమే చూపుతున్న విషయాన్ని సభ్యులకు తెలియజేయకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు . వివిధ సహకార సంఘాలతో పాటు పాలమాకుల సంస్థ కన్నా పెద్ద సంస్థ అయిన డిసిఎంఎస్ కు లక్షలాది రూపాయల విత్తనాలు అందజేసి తిరిగి వసూలు చేయకపోవడం పట్ల ఆయన ఆందోళన వ్యక్తం చేశారు . రైతులు గోల్డ్ లోన్ తీసుకుంటే ఆ నగలను సహకార సంఘంలో భద్రపరచకుండా ప్రైవేటు వడ్డీ వ్యాపారుల వద్ద తాకట్టుపెట్టి

అధిక మొత్తంలో డబ్బులు తెచ్చుకొని వాడుకోవడం వారి అవినీతికి పరాకాష్ట అని అన్నారు . డిపాజిట్ దారులకు మూడున్నర కోట్ల రూపాయలు చెల్లించాల్సి ఉండగా బ్యాంకుకు బయట నుండి రావాల్సిన నిధులు రెండున్నర లక్షలు మాత్రమే ఉన్నాయని తెలిపారు . ప్రస్తుత సీఈఓ రఘురాజ్ 31 లక్షల రూపాయలు అడ్వాన్స్ జీతశీ గ తీసుకోవడం ఏమిటని ప్రశ్నించారు . అక్రమ లావాదేవీలు జరిపి అవినీతికి పాల్పడిన శౌ రెడ్డి , రఘు రాజ్ లపై సహకార సంఘం అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకుండా 9 మంది డైరెక్టర్ల ఆస్తులను కస్టూడియంలోకి తీసుకోవడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు . వీరి అవినీతి వెనుక సహకార సంఘం ఉన్నతాధికారుల అండదండలు ఉన్నాయని ఆయన ఆరోపించారు . వెంటనే వీరిపై తగిన చర్యలు తీసుకొని పక్షంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు .

పాఠశాలలో వసతులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

తెలంగాణ మంజీరా హన్మకొండ

హసన్ పర్తి లోని పీఎంశ్రీ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలోని వసతులను జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి బుధవారం పరిశీలించారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన అటల్ టింకరింగ్ ల్యాబ్, కంప్యూటర్ ల్యాబ్, సీసీ కెమెరాల పనితీరు, కిచెన్ షెడ్, కిచెన్ గార్డెన్ లో పెంచుతున్న మొక్కలు, పాఠశాల పై సమావేశాలు, యోగ శిక్షణకు ఏర్పాటు చేసిన షెడ్డును కలెక్టర్ పరిశీలించారు. వాటికి సంబంధించిన వివరాలను జిల్లా కలెక్టర్ కు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుమా దేవి వివరించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలను కలెక్టర్ ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రభుత్వం పాఠశాలలు, కళాశాలల్లో అనేక సదుపాయాలను కల్పిస్తుందని, వాటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు కళాశాలకు క్రమం తప్పకుండా హాజరుకావాలన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో బాగా చదువుకుని ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల జిల్లా ఇన్చార్జి అదనపు కలెక్టర్ శేషాద్రి, డీఈవో ఎల్.వి. గిరిరాజ్ గౌడ్, ఎంఈఓ శ్రీనివాస్, స్థానిక తహసిల్దార్ కిరణ్ కుమార్, ఎంపీడీవో సుమన వాణి, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సునీత, అధ్యాపకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తెలంగాణ రెడ్డి సంఘం కార్యదర్శిగా కొలను జగ్జీవన్ రెడ్డి నియామకం .

శంషాబాద్. . అక్టోబర్ 7 తెలంగాణ మంజీరా . .

రెడ్డి సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా శంషాబాద్ కు చెందిన కొలను జగ్జీవన్ రెడ్డిని నియమించారు . ఈ మేరకు తెలంగాణ రెడ్డి సంఘం అధ్యక్షుడు బద్దురీ వెంకటేశ్వర్ రెడ్డి. , ప్రధాన కార్యదర్శి కొట్టం మధుసూదన్ రెడ్డి నియామక ఉత్తర్వులను ఆయనకు అందజేశారు . గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ పరిధిలోని శంషాబాద్ పట్టణానికి చెందిన కోలను జగ్జీవన్ రెడ్డి నీ నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు . ఈ నియామకం తక్షణమే అమల్లోకి వస్తుందని తెలిపారు . ఈ సందర్భంగా జగ్జీవన్ రెడ్డి మాట్లాడుతూ తనపై విశ్వాసంతో బాధ్యతలు అప్పగించిన రెడ్డి సంఘానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు . రెడ్డి సంఘం సభ్యుల సంక్షేమం కోసం సంఘం పటిష్టం కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు . రెడ్డి సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న సేవా కార్యక్రమాలను మరింత ఉధృతం చేసి ప్రతి సభ్యుడికి సేవలు అందే విధంగా చొరవ తీసుకుంటానని తెలిపారు . రెడ్డి కుల సోదరులందరూ సంఘం కార్యకలాపాలలో పాలుపంచుకునే విధంగా కిందిస్థాయి నుండి అందరిని కలుపుకొని పనిచేస్తానని జగ్జీవన్ రెడ్డి తెలిపారు . రాష్ట్ర రెడ్డి సంఘం సేవలను ప్రతి సభ్యుడికి అందే విధంగా చర్యలు తీసుకుంటానని ఆయన హామీ ఇచ్చారు .



చేనేత వస్త్ర ప్రదర్శన.... సేల్స్ స్టాల్ ని ప్రారంభించిన గుంటుపల్లి శ్రీనివాస రావు

ఖమ్మం బ్యూరో తెలంగాణ మంజీరా అక్టోబరు 7

తెలంగాణ రాష్ట్ర చేనేత పారిశ్రామికుల సహకార సంఘం లిమిటెడ్ వారిచే టీ ఎన్జీ ఓ స్ యూనియన్ భవన్, వీడియో స్ కాలనీ, ఖమ్మం నందు ఈ నెల 7 వ తేది నుండి 10 వ తేదీ వరకు ఏర్పాటు చేసిన చేనేత వస్త్రముల ఎగ్జిబిషన్ మరియు సేల్స్ స్టాల్ ను బుధవారం ఉదయం 10 గంటలకు టీ ఎన్జీ ఓ స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ స్టాల్ నందు అన్ని వర్గాల ఉద్యోగులు, ప్రజలు చేనేత వస్త్రాలు కొనుగోలు చేసి చేనేత కార్మికులకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కొణిదెన శ్రీనివాస్ పాల్గొని చేనేత వస్త్రాలు కొనుగోలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీజిఎస్ సిఓ (టెస్కో) శాఖ ఏడి వెంకటేశ్వర్లు, టీఎన్జీఓస్ యూనియన్ జిల్లా నాయకులు యర్రా రమేష్,తాళ్లూరి శ్రీకాంత్, ఏలూరి హరి కృష్ణ, సుధాకర్, బుర్రి వెంకటేశ్వర్లు మరియు మున్సిపల్ ఉద్యోగులు పాల్గొన్నారు.

పారా నాగేశ్వరావుకు టీజేఏ నాయకుల జన్మదిన శుభాకాంక్షలు

ఘనంగాసన్మానించినతెలంగాణజర్నలిస్టుఅసోసియేషన్ నాయకులు

ఖమ్మం. బ్యూరో తెలంగాణ మంజీరా అక్టోబరు 7

ఖమ్మం జిల్లా మున్నూరు కాపు సంఘం మాజీ జిల్లా అధ్యక్షులు, ప్రముఖ గ్రానైట్ వ్యాపారవేత్త పారా నాగేశ్వరావుకు తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ (టీజేఏ) ఖమ్మం జిల్లా నాయకులు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. టీజేఏ ఖమ్మం జిల్లా అధ్యక్షులు జి. నాగస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పారా నాగేశ్వరావును శాలువా, ఘనంగా సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జి. నాగస్వామి మాట్లాడుతూ పారా నాగేశ్వరావు ప్రజా సేవా కార్యక్రమాలతో పాటు వ్యాపార రంగంలోనూ తనదైన గుర్తింపు పొందారని అన్నారు. ఆయనకు భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయిలో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీజేఏ నాయకులు ఎం.డి. రషీద్, నల్లమోతు శ్రీనివాస్, కాసోజు పవన్ కుమార్, వేంపటి నాగేశ్వరావు తదితరులు పాల్గొని పారా నాగేశ్వరావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ప్రభుత్వం ఉపాధి అవకాశాలు పై నిరుద్యోగ యువతకు భరోసా

ఖమ్మం బ్యూరో తెలంగాణ మంజీరా అక్టోబరు 6

వేపకుంట్ల పంచాయతీ కార్యదర్శి కి సర్టిఫికెట్ అందజేసిన యువత

రఘునాధపాలెం మండలం వేపకుంట్ల గ్రామం పంచాయతీ కార్యాలయంలో గ్రామానికి చెందిన నిరుద్యోగ యువత కు సర్టిఫికెట్లు కార్యదర్శి కి అందజేశారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో కనిపిస్తున్న నిరుద్యోగ ఉపాధి అవకాశాలు యువతలో కనిపించాలన యువకులు కోరారు గ్రామ స్థాయి లో కూడా యువతకు ఉపాధి కల్పించే విధంగా ప్రభుత్వం చేపట్టాలని యువకులు కోరారు ప్రభుత్వం అండగా ఉండాలని యువత కోరారు.. కార్యక్రమంలో గ్రామ పెద్దలు రాజా, సందీప్, యువకుడు బాలిన వెంకటేశ్వర్లు, గ్రామపంచాయతీ కార్యదర్శి తదితరులు ఉన్నారు.